




















CMR
CMR Technical Campus
Approved by AICTE,New Delhi,affiliated to JNTUH,Hyd
TASK
WELCOME TO
Infosys Campus Connect
Infosys Campus Connect
Faculty Enablement Program
06th to 08th July, 2015
Venue : Block-C , Seminar hall -2







# సీఎంఆర్‌లో ఫ్యాకల్టీ ఎనబుల్‌మెంట్ ప్రోగ్రామ్

## క్యాంపస్ కనెక్ట్ కళాశాలల ఉపాధ్యాయులకు మూడు రోజుల పాటు శిక్షణ



వివిధ రాష్ట్రాలకు చెందిన ఇంజనీరింగ్ కాలేజీల ఉపాధ్యాయులతో సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ చైర్మన్, డైరెక్టర్, సిబ్బంది

**మేడ్చల్ :** మండలంలోని కండ్లకోయ పరిధిలో గల సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో ఫ్యాకల్టీ ఎనబుల్‌మెంట్ ప్రోగ్రాంను నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం 6వ తేదీన ప్రారంభం కాగా నేటితో ముగుస్తుంది. సీఎంఆర్ టెక్నికల్ కళాశాల, తెలంగాణ నైపుణ్య మరియు జ్ఞానాభివృద్ధి సంస్థ(టాస్క్), ఇన్ఫోసిస్ క్యాంపస్ కనెక్ట్‌లు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశంలోని అనుబంధ క్యాంపస్ కనెక్ట్ కళాశాలల ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు టాస్క్ సీఈవో సుజీవ్‌నాయర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఉపాధ్యాయులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని తదనుగుణంగా విద్యార్థులకు ప్రణాళికబద్ధంగా పాఠాలు బోధించి వారిని ఉన్నతశిఖరాలకు చేర్చాలన్నారు. విద్యార్థులకు నూతన పరిజ్ఞానం, దానికి కావాల్సిన బోధన పద్ధతులు అనుసరించి క్యాంపస్ ఇంటర్వ్యూలకు మరియు ఇండస్ట్రీకి కావాల్సిన విధంగా సన్నద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాలుగు రాష్ట్రాల నుంచి 90 మంది ఇంజనీరింగ్ ఉపాధ్యాయులు హాజరైనట్లు కళాశాల చైర్మన్ గోపాల్‌రెడ్డి, డైరెక్టర్ రాజిరెడ్డిలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ టాస్క్ అధికారులు సుజయ్‌కరంపూరి, వి.కె.స్వామి, శ్రీనివాస్, సృజన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలానుగుణంగా విషయ పరిజ్ఞానం పెంచుకోవాలి

**మేడ్చల్, న్యూస్‌టుడే:** అధ్యాపకులు కాలానుగుణంగా విషయ పరిజ్ఞానం పెంచుకొని ప్రణాళికాబద్ధంగా పాఠ్యాంశాలు బోధించాలని రాష్ట్ర నైపుణ్య జ్ఞానాభివృద్ధి సంస్థ సీఈఓ సుజయ్‌కరన్‌పూడి అన్నారు కండ్లకోయ గ్రామంలోని సీయంఆర్ టెక్నికల్ కళాశాలలో టాస్క్, ఇన్ఫోసిస్ క్యాంపస్ సంయుక్తంగా నిర్వహించిన ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది ఈ సందర్భంగా సుజాయ్‌తో పాటు టాస్క్ డైరెక్టర్ వి కె స్వామి, స్కిల్స్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ నగేష్ మాట్లాడుతూ ప్రపంచదేశాలలో పరిశోధనలకు పెద్దపీట వేస్తున్నారన్నారు కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రాజిరెడ్డి, చైర్మన్ గోపాల్‌రెడ్డి, కార్యదర్శి వసంత లత పాల్గొన్నారు

# విద్యార్థులను సన్మార్గంలో నడిచేలా చూడాలి

**మేడ్చల్ రూరల్:** ఉపాధ్యాయవృత్తి అత్యున్నతమైనదని, విద్యార్థులను సన్మార్గం నడిపించేలా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సుధీర్‌రెడ్డి అన్నారు గుండ్లపోచంపల్లిలోని సెంట్ ఆగ్నెస్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఎనిమిదో వార్షికోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడంలో ఉపాధ్యాయుల

# నేటి నుంచి విద్యార్థులకు శిక్షణ తరగతులు

మేడ్చల్, న్యూస్‌టుడే: సీఎంఆర్ టెక్నిక్ కళాశాలలో నేటి నుంచి సాంకేతిక పరిజ్ఞానంపై ప్రాంగణ నియామకాలకు వెళ్లే విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సృజన్‌రాజు తెలిపారు

# విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలి



శిక్షణ పొందుతున్న అధ్యాపకులు

మేడ్చల్ రూరల్ : నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అధ్యాపకులు విద్యార్థులకు ఉన్నతులుగా తీర్చిదిద్దాలని టాస్క్ సీఈవో సుజిత్‌నాయర్ సూచించారు. టాస్క్(తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్), ఇన్ఫోసిస్ క్యాంపస్ కనెక్ట్ ఆధ్వర్యంలో మండల పరిధిలో కండ్లకోయలో ఉన్న సీఎంఆర్ టెక్నికల్ కళాశాలలో రెండు రోజులుగా అధ్యాపకులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణిస్తున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే ప్రణాళికబద్ధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం సిద్ధం చేయాల్సిన బాధ్యత అధ్యాపకులపైనే ఉందన్నారు. టాస్క్ ఎలక్ట్రానిక్స్ డైరెక్టర్ సుజాయ్ కరంపురి మాట్లాడుతూ విద్యార్థులు విజయవంతంగా క్యాంపస్ ఇంటర్వ్యూలను ఎదుర్కొనేలా, పారిశ్రామికంగా రాణించేలా అధ్యాపకులు తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ప్రతినిధి డాక్టర్ స్వామి, ఇన్ఫోసిస్ ముఖ్య ప్రతినిధి డాక్టర్ నాగేశ్, సీఎంఆర్ విద్యా సంస్థల చైర్మన్ గోపాల్ రెడ్డి, కార్యదర్శి వసంత లత, డైరెక్టర్ డాక్టర్ ఏ.రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో నాలుగు రాష్ట్రాలకు చెందిన 90 మంది అధ్యాపకులు పాల్గొంటున్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న టాస్క్ ప్రతినిధి

# అధ్యాపకులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి



శిక్షణలో పాల్గొన్న అధ్యాపకులు

## 'టాస్క్' సీఈఓ సుజీవ్ నాయర్

మేడ్చల్ రూరల్: అధ్యాపకులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని తదనుగుణంగా భోదించాలని తెలంగాణ నైపుణ్య, జ్ఞానాభివృద్ధి సంస్థ (టాస్క్) సీఈఓ సుజీవ్ నాయర్ అన్నారు. మండలంలోని కండ్లకోయ గ్రామంలోని సీఎంఆర్ టెక్నికల్ కళాశాలలో టాస్క్, ఇన్ఫోసిస్ ఆధ్వర్యంలో సంయుక్తంగా కళాశాలల అధ్యాపకుల శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ మార్కెట్‌లో చోటుచేసుకుంటున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అధ్యాపకులు అలవర్చుకుని నూతన విద్యావిధానంతో భోదించాలని తెలిపారు. విద్యార్థుల ఉన్నత శిఖరాలను చేర్చే బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు. వారి నిర్ణయించుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకుని ముందుకు సాగేలా తోడ్పాటు అందించాలని సూచించారు. కార్యక్రమంలో టాస్క్ డైరెక్టర్ సుజయ్, వీకే మూర్తి, ఇన్ఫోసిస్ హెచ్‌ఓడీ నగేష్, సీఎంఆర్ కళాశాల చైర్మెన్ గోపాల్‌రెడ్డి, సెక్రటరీ వసంతలత, డైరెక్టర్ రాజిరెడ్డి, రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుంచి అధ్యాపకులు పాల్గొన్నారు.